పేదల ఆరోగ్యానికి భరోసా

ముస్తాబాద్, అక్టోబర్ 1: సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నదని సర్పంచ్ వెల్ముల విజయ పేర్కొన్నారు. నామపూర్‌లో ఆదివారం పిల్లి మల్లయ్యకు ₹40 వేలు, చిట్టవేని గంగల్‌కు ₹26వేలు, బత్తుల దేవేంద్రకు ₹22వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు అనిల్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి నారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వకీలొద్దీన్, నేతలు సురేశ్, బాలచంద్రం, మల్లేశం, కుమార్, నరేంద్రాచారి, రాజబాబు రాజు, నవీన్, ఎల్లం ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

LAND FOR SALE

★మొగ్దుంపూర్‌లో 9.5 గుంటల భూమి అమ్మబడును. కరీంనగర్ to పెద్దపల్లి హైవే నుండి 500 మీ. గుంట 5 లక్షలు. 9989126840.
NT-310239

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

గంభీరావుపేట: శ్రమదానంలో పాల్గొన్న జడ్పీటీసీ విజయ, నేతలు

కలెక్టరేట్: రైతుబజార్‌లో చెత్తను తొలగిస్తున్న బ్యాంకు అధికారులు

ముస్తాబాద్: ర్యాలీ తీస్తున్న ఎంపీపీ శరత్‌రావు, గ్రామస్తులు

రోడ్లు ఊడ్చి.. చెత్త తొలగించి..

- పలు గ్రామాల్లో 'స్వచ్ఛతా హీ సేవ'
- శ్రమదానంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సిరిసిల్ల నియోజకవర్గంతోపాటు ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్నివర్గాల ప్రజలు రోడ్లు ఊడ్చి, చెత్తను తొలగించి.. శ్రమదానంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతిఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

– సిరిసిల్ల రూరల్/గంభీరావుపేట/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/కలెక్టరేట్, అక్టోబర్ 1

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలో రోడ్డును శుభ్రం చేస్తున్న ఎంపీపీ మానస, సర్పంచ్ అనిత, ప్రజాప్రతినిధులు

● తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు చిన్నలింగాపూర్, కస్బెకట్కూర్ గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. అంతకుముందు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. పరిసరాల శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఎంపీపీ పడిగెల మానస పేర్కొన్నారు. ఇక్కడ వైస్ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వల్లకొండ వేణుగోపాల్‌రావు, సర్పంచులు అంకారపు అనిత, మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, ఎంపీటీసీ రాము, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిరుపతి, ఉప సర్పంచులు రాములు, మంజుల రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రోజా ఉన్నారు.

● గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, కార్యాలయాలు, విద్యాలయాల వద్ద చెత్తాచెదారాన్ని ప్రజలు, ప్రజాప్రతినిధులు తొలగించి శుభ్రం చేశారు. గోరంటాలలో నిర్వహించి వేడుకలో జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ పాల్గొని గ్రామస్తులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని జడ్పీటీసీ సూచించారు. ఇక్కడ సర్పంచులు కటకం శ్రీధర్, కొలుముల అంజమ్మ, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యదర్శులు ఉన్నారు.

● ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు రాజన్నపేట, దుమాల గురుకుల పాఠశాలలో శ్రమదానం చేశారు. రోడ్లను శుభ్రం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఇక్కడ సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ప్రిన్సిపాల్ ఉన్నారు.

● తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలోని బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు శ్రమదానం చేశారు. పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. స్వచ్ఛతను పాటించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, ఎన్ఎస్ఎస్ పర్యవేక్షణ అధికారి అరుణ్‌బాబు, భవ్యశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

● ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మద్దికుంట, మోహినికుంట, గూడెం, తుర్కపల్లి గ్రామాల్లో శ్రమదానం నిర్వహించారు. ఇక్కడ ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్‌రావు, సర్పంచులు గాండ్ల సుమతి, జనగామ భాగ్యశ్రీ, వనజ, కాశోళ్ల పద్మ, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావు, ఉప సర్పంచులు కదిరె భూమయ్య, నారాయనోజి సంధ్య, నేతలు కొమ్ము బాలయ్య, ఈగడురాళ్ల సంతోష్, కుర్ర సావిత్రి, కృష్ణవేణి, కృష్ణ పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట మండలం అనంతారంలో స్వచ్ఛతా హీ సేవపై అవగాహన ర్యాలీ తీశారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ పుష్పలత కోరారు.

● జిల్లా కేంద్రంలోని రైతుబజార్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూబీఐ చీఫ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్ బ్యాంకు సిబ్బంది కలిసి రైతుబజార్‌లో చెత్తను తొలగించి, మార్కెట్ పరిసరాలను శుభ్రం చేశారు. ఇక్కడ లీడ్ బ్యాంక్ మేనేజర్ టీఎన్ మల్లికార్జున్‌రావు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: జిల్లెల్లలో పాల్గొన్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఇల్లంతకుంట: అనంతారం గ్రామంలో ర్యాలీ తీస్తున్న సర్పంచ్, గ్రామస్తులు ముస్తాబాద్: పిచ్చి మొక్కలను తొలగిస్తున్న జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, గ్రామస్తులు

వృద్ధుల పట్ల ప్రేమతో మెలగాలి

కలెక్టరేట్, అక్టోబర్ 1: వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో మెలగాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ కోరారు. ఆదివారం వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో పలువురు వృద్ధులను సన్మానించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టిందన్నారు. ఎల్లారెడ్డిపేట, మండెపల్లిలో ఓల్డ్ ఏజ్ హోమ్స్ ఇందుకు నిదర్శనమన్నారు. ఇక్కడ ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం, సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, జనపాల శంకరయ్య, వెల్దండి దేవదాస్, రోజా, సీడీపీవోలు సుచరిత, పద్మ, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

కొడుకును చంపిన తండ్రి రిమాండ్

గంభీరావుపేట, అక్టోబర్ 1: సముద్రలింగాపూర్‌కు చెందిన కుంట రమేశ్ హత్య కేసులో అతడి తండ్రిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేశ్ హత్య కేసు వివరాలను సీఐ వెల్లడించారు. గతంలో రమేశ్ లైన్‌మెన్‌గా పని చేసేవాడని, మద్యానికి బానిస కావడంతో ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. అప్పటి నుంచి ఏ పని చేయకుండా మద్యం తాగుతూ తండ్రి సాయిలు, ఆంధ్రురాలైన తల్లి మల్లవ్వ, అంగవైకల్యంతో బాధపడుతున్న సోదరుడు సత్యనారాయణను వేధించేవాడని తెలిపారు. మద్యం తాగడానికి తల్లిదండ్రులు, సోదరుడికి వచ్చే పింఛన్ డబ్బులను ఎత్తుకెళ్లేవాడని చెప్పారు. రమేశ్ వేధింపులకు తండ్రి సాయిలు విసిగిపోయాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంట్లో పడుకుని ఉన్న రమేశ్ తలపై గొడ్డలితో సాయిలు దాడి చేసి హత్య చేశాడు. సాయిలును ఆదివారం లింగాపూర్ బస్టాండ్ సమీపాన పట్టుకుని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ మహేశ్, సిబ్బంది ఉన్నారు.

రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, అక్టోబర్ 1: వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు ధర్మగుండంలో పవిత్ర స్నానాలు చేశారు. గర్భగుడిలో అభిషేక, ఆకుల, అన్నపూజలు నిర్వహించారు. రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకున్నారు. దాదాపు 10వేలకు పైగా భక్తులు దర్శించుకోగా, స్వామివారికి రూ.16లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు.

అందరి సహకారంతో అవార్డు

ముస్తాబాద్, అక్టోబర్ 1: ప్రజలందరిక సహకారంతో నామాపూర్ గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్ర స్థాయి అవార్డు వచ్చిందని సర్పంచ్ వెల్ముల విజయరాంరెడ్డి పేర్కొన్నారు. గ్రామానికి అవార్డు రావడంపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆదివారం వారు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వెల్ముల విజయరాంరెడ్డి, పంచాయతీరాజ్ కార్యదర్శి కోమటిరెడ్డి సౌజన్యను సన్మానించారు. ఇక్కడ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి నారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వకీలొద్దీన్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సురేశ్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు ఆకారం బాలచంద్రం, తలారి మల్లేశ్, యూత్ అధ్యక్షుడు గుండవేని కుమార్, సోషల్ మీడియా వారియార్ నరేంద్రాచారి, తప్పెట రాజబాబు, యారపు రాజు, బిట్ల నవీన్, సల్కం ఎల్లం ఉన్నారు.

తంగళ్లపల్లివాసికి అరుదైన గౌరవం

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 1: తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యోతిష్కులు, వాస్తు, సంఖ్య శాస్త్ర నిపుణుడు గడదాస్ సత్యనారాయణకు అరుదైన గౌరవం దక్కింది. వరంగల్ పట్టణంలో హైదరాబాద్‌కు చెందిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వైదిక జ్యోతిష్య సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో సత్యనారాయణకు వాస్తు రత్న బిరుదును ప్రదానం చేసి సత్కరించారు. బీఆర్ఎస్ తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు రాజన్నతోపాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.